06ATP27_06ATP27.qxd 29-03-2023 PM 10:19 Page 1



# వేసవిని దృష్టిలో పెట్టుకోండి

- సర్పంచులు, కార్యదర్శులు అప్రమత్తంగా వుండాలి
- సమావేశాలకు రాకపోతే సీవియర్ యాక్షన్
- అధికారులను హెచ్చరించిన ఎంపిపి, ఎంపిడిఓలు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి గజ్జల వెంగళరెడ్డి

**బత్తలపల్లి, మార్చి 29 ప్రభాతవార్త :** రానున్నది వేసవి కాలం, గ్రామాలలో మంచినీటి ఎద్దడితో పాటు అనారోగ్య సమస్యలు ఎక్కువగా వచ్చే వీలున్నందున కార్యదర్శులు, సర్పంచులు అప్రమత్తంగా వుండాలని ఎంపిపి గజ్జల వెంగళరెడ్డి, ఎంపిడిఓ సాయిమనోహర్‌లు ఆదేశించారు. అదేవిధంగా సర్వసభ్య సమావేశానికి హాజరు కాని అధికారులపై సీవియర్ యాక్షన్ తీసుకుని కలెక్టర్‌కు నివేధిస్తామని ఎంపిడిఓ హెచ్చరించారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామాలలో మంచినీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సర్పంచు, కార్యదర్శులు గ్రామాలలోని చేతిపంపులు, పంచాయితీ బోర్లు పనిచేసేలా చూసుకోవాలన్నారు. ఇందుకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వరలక్ష్మి మాట్లాడుతూ గ్రామాలలో సత్యసాయి నీరు నెలలో 10 రోజుల పాటు రావడం లేదని, దీనిని దృష్టిలో పెట్టుకుని సర్పంచులు, కార్యదర్శులు చర్యలకు ఉపక్రమించాలన్నారు. చేతి పంపులు రిపేరి వున్నట్లు తెలియజేసిన వెంటనే మరమ్మత్తులు చేసేందుకు మెకానిక్‌ను సైతం సిద్ధంగా వుంచామన్నారు. గ్రామాలలో కంపచెట్లను నరికి వాటిని బొగ్గులుగా మార్చేందుకు ఇతర రాష్ట్రాలనుండి వ్యక్తులు వచ్చారని, బొగ్గులు గ్రామానికి రెండుకిలోమీటర్లు కాకుండా దగ్గరలోనే బట్టీలు పెట్టడంతో పొగ వ్యాపించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, చర్యలు తీసుకోవాలని ఎంపిపి ఎంపిడిఓకు సూచించారు. కార్యదర్శులు గ్రామాలలో ఎప్పటికప్పుడు పర్యటిస్తూ మంచినీటి కొరత, అనారోగ్యం భారినపడిన వారివివరాలు సేకరిస్తూవుండాలన్నారు. వైద్యాధికారిణి తేజశ్రీమాట్లాడుతూ మండల అధికారుల సహకారంతో ఆల్‌బెండజోల్ మాత్రల పంపిణీ వందశాతం పూర్తీచేశామన్నారు. రాబోయేది వేసవి కనక వడదెబ్బ, ఎండవేడిమిని దృష్టిలో పెట్టుకుని వేకువ జామునే ప్రజలు పనులకు వెళ్లి రావడం మంచిదన్నారు. మండలంలో ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాలలో ఇప్పటికీ నిర్మాణాలు మొదలు పెట్టని వారికి నోటీసులు ఇచ్చి వారిపేర్లు తొలగించి ఇళ్లులేని నిరుపేదలకు ఇంటిపట్టాలు ఇవ్వవచ్చునని ఎంపిపి డిప్యూటి తహశీల్దార్ హరిప్రసద్‌కు సూచించారు. అనంతరం ఇతర శాఖల అధికారులు ఆయా శాఖల ప్రగతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు కోటి సుధ, వైస్ ఎంపిపి సాకే పార్వతి, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, పశువైద్యాధికారి గురనాధరెడ్డి, ఒడల ఇంజనీర్ రమణయ్య, ఏపిఓ ఆదెప్ప, ఏఓ ఓబిరెడ్డి, ఇతర శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

# శ్రీరామనవమికి సర్వం సిద్ధం

- పలు గ్రామాలలో కళ్యాణోత్సవాలు


సీతారామస్వామి విగ్రహలు

**బత్తలపల్లి, మార్చి 29 ప్రభాతవార్త :** శ్రీరామపర్వధినానికి మండలంలోని పలు రామాలయాలు అందంగా ముస్తాబయ్యాయి. అంతేకాకా సీతా, రాముల కళ్యాణోత్సవాన్ని పలు గ్రామాలలో నిర్వహించేందుకు ఆయా గ్రామాల పెద్దలు ఏర్పాట్లు చేశారు. ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా దేవాలయాలను రంగు, రంగుల లైటింగులతో అలంకరించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన సంఘమేశ్వర క్షేత్రంలోనూ, పోట్లమర్రి, లింగారెడ్డిపల్లి, గుమ్మళ్లకుంట, జలాలపురం, రాఘువంపల్లి, ముష్టూరు, సంగాల, అప్పరాశ్చెరువు, తంభాపురం, వేల్పుమడుగు, గంటాపురం, నల్లబోయనపల్లి, కట్టకిందపల్లి, డి.చెర్లోపల్లి గ్రామాలలో గ్రామపెద్దలు అన్ని ఏర్పాట్లు చేశారు. లింగారెడ్డిపల్లి, గుమ్మల్లకుంట గ్రామాలలో కళ్యాణోత్సవంకు ఏర్పాట్లు చేశారు. మండలంలోని పోట్లమర్రి గ్రామంలో ఆరు సంవత్సరాల తర్వాత శ్రీరామనవమి వేడుకలు నిర్వహించనున్నారు. సీతారామంజనేయస్వామి వద్ద ఉట్లపరుస నిర్వహించనున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. . మండలంలో శ్రీరామ నవమి వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్‌ఐ శ్రీహర్ష ఈ సందర్భంగా ఆయా గ్రామపెద్దలకు సూచించారు.

# ఘణంగా టిడిపి పార్టీ ఆవిర్బావ దినోత్సవం


ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తూ, జెండా ఆవిష్కరిస్తున్న టిడిపి నాయకులు

**బత్తలపల్లి, మార్చి 29 ప్రభాతవార్త :** మండలంలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్బావ దినోత్సవాన్ని ఘణంగా నిర్వహించారు. బుధవారం ఆ పార్టీ మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి నేతృత్వంలో టిడిపి పార్టీ కార్యాలయంలో ఎన్టీర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. . ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేటందుకు 1982లో దివంగత ముఖ్యమంత్రి, తెలుగు ప్రజల ఆరాధ్య నటుడు తారకరామారావు పార్టీని ప్రారంభించడం జరిగిందన్నారు. ఆయన చూపిన బాటలో మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు ఇప్పటికి తెలుగువారి కోసం తెలుగుదేశం పార్టీ ప్రజల అభివృద్ధికి పాటుపడడం గర్వకారణమన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. వచ్చేఎన్నికలలో టిడిపిపార్టీని అఖండమైన మెజారిటీతో గెలిపించి చంద్రబాబు నాయుడిని మరోసారి ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క టిడిపి నాయకుడు, కార్యకర్తలపై వుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జ్ సురేంద్రనాయుడు, సుబ్బరాయుడు, జక్కంపూటి నాగభూషణ, తెలుగురైతు నియోజకవర్గ అధ్యక్షులు చల్లా శ్రీనివాసులనాయుడు, రంగానాయుడు, నాగార్జునరెడ్డి, నెట్టెం వెంకటరమణ, గోనుగుంట్లఅమర్‌నాథ్‌చౌదరి, నాగభూషణ, అప్పస్వామి, అయ్యప్పనాయుడు, మోహన్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు యోధుడు తమ్మినేని రంగన్న వర్ధంతిని జయప్రదం చేయండి

-సీపీఐ తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున

**ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త**

సీనియర్ కమ్యూనిస్టు యోధుడు ఛాయాపురం తమ్మినేని రంగన్న వర్ధంతి ఈనెల 31వ తేదీన శుక్రవారం ఉరవకొండ పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని నియోజకవర్గంలోని కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని సీపీఐ తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ భూస్వామి కుటుంబంలో జన్మించినా విలాసవంతమైన జీవితాన్ని కాదనుకొని తమ్మినేని రంగన్న పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై చివరి శ్వాస వరకు పేద ప్రజల పక్షాణ వారి సమస్యల పరిష్కారానికి పోరాటం చేశారన్నారు. ఆయన పోరాట పటిమ నేటి కమ్యూనిస్టులకు స్ఫూర్తిదాయకమని అలాంటి మహనీయులను స్మరించుకొని ఆయన బాటలో నడవటం కమ్యూనిస్టుల బాధ్యతన్నారు.

# ఘనంగా తేదేపా ఆవిర్భావ దినోత్సవం


కేక్‌ను కట్ చేస్తున్న దృశ్యం

**గుడిబండ, మార్చి 29 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో తేదేపా 41 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తేదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప ఆధ్వర్యంలో తేదేపా నాయకులు, కార్యకర్తలు నందమూరి తారక రామారావు విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మద్దనకుంటప్ప మాట్లాడుతూ.. తేదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహజంచారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులుతోపాటు ప్రధాన కార్యదర్శి లాయర్ శివకుమార్, జయన్న, యువనాయకుడు దుర్గేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు లక్ష్మినరసప్ప, భీమరాజు, మాజీ ఎంపిటిసి కిష్టప్ప, రామాంజి, బాదిపల్లెప్ప, డిష్ కాంతరాజు, జానీ, మాస్.వెంకటరమణ తేదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓనీల వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు


వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**గుడిబండ, మార్చి 29 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తివ్మ్మాలాపురం గ్రామంలో సీనియర్ పాత్రికేయులు బిహెచ్ రాయుడు కుమార్తె శ్రీలత ఓనీల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఎలు సుధాకర్, ప్రభాకర్‌రెడ్డి, సర్పంచులు కరుణాకర్‌గౌడ్, సతీష్‌లు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వనజ, శశిధర్, మాజీ ఎంపిపి ఎల్కె నరసింహప్ప, మాజీ వైస్ ఎంపిపి బసవరాజు, రొళ్ల ఎంపిపి విజయారంగే గౌడ్, సర్పంచు ప్రసన్న, అమరాపురం సర్పంచు వాగేష్, లాయర్లు గోవర్ధన్‌రెడ్డి, అశ్వర్థ నారాయణ, డిహెచ్‌పిఎస్ హనుమంతు, డీలర్ హనుమంత రాయప్ప, వైకాపా నాయకులు రవిశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టెండర్ల ద్వారా పంచాయతీకు రూ.6.94 లక్షలు పెరిగిన ఆదాయం

-సిండికేట్‌గా టెండర్లలో పాల్గొని గుడ్‌విల్ పంచకుకున్న పాటదారులు

-ఐదు అంశాలకు ఒక్క టెండరు కూడా దాఖలుకాని వైనం



టెండర్ బాక్సులు తెరుస్తున్న పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ సిబ్బంది

**ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త :** ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీకు ప్రతిఫలమిచ్చు వ్యాపారములపై 2023-24 సంవత్సరానికి సుంకం వసూళు చేయడానికిగాను నిర్వహించిన సీల్డు కవర్ టెండర్ల ద్వారా 3శాతం స్టాంప్ డ్యూటీతో కలిపి పంచాయతీకు గత ఏడాది కంటే 6,94,539 రూపాయలు ఆదాయం పెరిగింది. బుధవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాన్నం 2 గంటల వరకు టెండర్ల దాఖలుకు అవకాశం ఇవ్వగా 3 గంటలకు పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ ఆధ్వర్యంలో టెండర్‌దారుల సమక్షంలో టెండర్ బాక్సులు తెరిచి హెచ్చు పాటదారులకు టెండర్లను ఖరారు చేశారు. దినసరి మార్కెట్ నుండి సుంకం వసూళ్లకు 12,10,111 రూపాయలు ఆప్‌సెట్ ప్రైజ్‌గా నిర్ణయించగా ఐదుగురు టెండర్లు దాఖలు చేయగా యం.పెన్నయ్య 12,12,111 రూపాయలు టెండర్ దక్కించుకున్నారు. గత ఏడాది ఈ టెండర్ 11,00,101 రూపాయలకు ఖరారై ఉండగా గత ఏడాదికి కంటే పంచాయతీకు 1,12,010 రూపాయల ఆదాయం పెరిగింది. బస్టాండు నుండి సుంకం వసూళ్లకు 6,18,199 రూపాయలు ఆప్‌సెట్ ప్రైజ్ నిర్ణయించగా ఆరుగురు టెండర్లు దాఖలు చేయగా యం.నగేష్ 6,18,500 రూపాయలకు టెండర్ దక్కించుకున్నారు. గత ఏడాది ఈ టెండర్ 5,61,999 రూపాయలకు ఖరారై ఉండగా గత ఏడాదికంటే పంచాయతీకు 56,501 రూపాయల ఆదాయం పెరిగింది. కసాయి అంగళ్ల నుండి సుంకం వసూళ్లకు 5,97,300 రూపాయలు ఆప్‌సెట్ ప్రైజ్‌గా నిర్ణయించగా ఏడుగురు టెండర్లు దాఖలు చేయగా సి.బాలాజీ 6,34,999 రూపాయలకు టెండర్ దకి ్కంచుకున్నారు. గత ఏడాది ఈ టెండర్ 5,43,000 రూపాయలకు ఖరారై ఉండగా గత ఏడాది కంటే పంచాయతీకు 91,999 రూపాయలు ఆదాయం పెరిగింది. మేకల గొర్రెల మార్కెట్ నుండి సుంకం వసూళ్లకు 6,61,100 రూపాయలుగా నిర్ణయించగా ఏడుగురు టెండర్ దాఖలు చేయగా సి.మహేష్ 6,62,500 రూపాయలకు టెండర్ దక్కించుకున్నారు. గత ఏడాది ఈ టెండర్ 6,01,000 రూపాయలకు ఖరారై ఉండగా గత ఏడాది కంటే పంచాయతీకు 61,500 రూపాయలు ఆదాయం పెరిగింది. ఫ్లష్‌అవుట్ పాయిఖానా నుండి టెండర్ వసూళ్లకు 2,69,500 రూపాయలు ఆప్‌సెట్ ప్రైజ్ నిర్ణయించగా 11 మంది టెండర్లు వేయగా యం.అశోక్ 5,97,300 రూపాయలకు టెండర్ దక్కించుకున్నారు. గత ఏడాది ఈ టెండర్ 2,45,000 రూపాయలకు ఖరారై ఉండగా గత ఏడాది కంటే పంచాయతీకు అనూహ్యంగా 3,52,300 రూపాయలు ఆదాయం పెరిగింది. ప్రజారోగ్య సిబ్బందికి కొబ్బెర నూనె, సబ్బులు సరఫరా, స్టేషనరీ సరఫరా, వీధి విద్యుత్ దీపాలు, సామాగ్రి సరఫరా, హైమాక్స్ లైట్ల సరఫరాకు రెండేసి చొప్పున టెండర్లు దాఖలు కాగా తక్కువ ధర కోడ్ చేసిన వారికి టెండర్లు ఖరారు చేయాల్సి ఉంది. ప్రజారోగ్య సామాగ్రి, బ్లీచింగ్ పౌడర్, ఫినాయిల్, పొడి సున్నం, మెలాధిన్, సిబ్బందికి పాదరక్షలు, యూనిఫారమ్ గుడ్డలు, రక్షిత మంచినీటి సరఫరా పధకానికి చెందిన మోటార్ల రీవైండింగ్ అంశాలకు టెండర్లు దాఖలు కాలేదు. టెండర్‌దారులు సిండికేట్‌గా ఏర్పడి టెండర్లు దాఖలు చేయగా టెండర్ల ఖారారు అనంతరం పంచాయతీ ఆవరణంలోనే గుడ్‌విల్ పంచుకోవడం కనిపించింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చేజాల ప్రభాకర్, పి.నిరంజన్‌గౌడ్, యం.రామాంజినేయులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి వేడుకలకు ముస్తాబైన ఆలయాలు

-నేడు జరుగనున్న శ్రీ సీతారాముల కళ్యాణం, రథోత్సవం



**ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త :** స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం చైత్ర శుద్ధ నవమి గురువారం జరిగే శ్రీరామ నవమి పర్వదినానికి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని శ్రీరాముని, శ్రీ ఆంజినేయస్వామివార్ల ఆలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. పట్టణంలోని 11వ వార్డు పాత బళ్లారి రోడ్డులోగల పార్కు శ్రీ అభయాంజినేయస్వామి ఆలయంలో అర్చకులు ఆకుల రమేష్‌స్వామి, యస్.అనంతయ్య స్వామిల ఆధ్వర్యంలో ఉదయం శ్రీ రామాంజినేయస్వామి, శాంతి హోమాలు, యజ్ఞం, 11.30 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం, మధ్యాన్నం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 4.30 గంటలకు రథోత్సవ కార్యక్రమం వైభవంగా జరుగనుంది. ఇందిరానగర్ 2వ రోడ్డులోని శ్రీ వీరాంజినేయస్వామి ఆలయంలో ఉదయం శ్రీ సీతారామ హోమం, మధ్యాన్నం అభిజిత్ లగ్నంలో శ్రీ సీతారాముల కళ్యాణం, అన్నదానం, సాయంత్రం దేవేరి, స్వామివారి పల్లకీ సేవ అర్చకులు ఎ.వి.రమణకుమార్ ఆధ్వర్యంలో జరుగనున్నాయి.

# అట్టహాసంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

-పార్టీ వ్యవస్థాపకులు దివంగత ఎన్టీఆర్ చిత్రపటంతో భారీ ర్యాలీ

-పార్టీ కార్యాలయంవద్ద జండా ఆవిష్కరణ, కేక్ కటింగ్


ఉరవకొండలో అంబేద్కర్ విగ్రహంవద్ద టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న టీడీపీ శ్రేణులు


**ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త :** పట్టణంలో బుధవారం తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం వైభవంగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు అట్టహాసంగా జరిగిన వేడుకల్లో భాగంగా స్థానిక పార్టీ కార్యాలయం నుండి దివంగత మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ చిత్రపటంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి స్థానిక అంబేద్కర్ విగ్రహం కూడళిలో చిత్రపటానికి పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేసి కేక్ కట్‌చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలకు కూడు, గూడు, గుడ్డ నినాదంగా తెలుగుదేశం పార్టీను ఎన్టీఆర్ 1982 మార్చి 29న స్థాపించారని కేవలం 9 నెలల్లోనే రాష్ట్రంలో అధికారంను కైవసం చేసుకొని చరిత్ర సృష్టించారన్నారు. ఆ తరువాత ఆయన మూడు ధపాలుగా 7 సంవత్సరాలపాటు ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు. ఆతరువాత పార్టీ బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబునాయుడు 1995 నుండి 2004 వరకు ఏకధాటిగా రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా 9 సంవత్సరాలు పనిచేసి అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా కొనసాగిన వ్యక్తిగా పేరు గడించారన్నారు. 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చివరి ముఖ్యమంత్రిగా కూడా పనిచేశారన్నారు. తెలుగుదేశం పార్టీ 41 సంవత్సరాల ప్రస్థానంలో 21 సంవత్సరాలపాటు రాష్ట్రంలో అధికారంలో ఉండటం విశేషమన్నారు. బలమైన క్యాడర్, అంకితభావం కల్గిన కార్యకర్తలు కల్గిన పార్టీగా నిలిచిపోయిందని ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన ఉత్సాహంతో వచ్చే 2024 ఎన్నికల్లో పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఎన్.విజయభాస్కర్, కార్యదర్శి మోపిడి గోవిందు, నాయకులు దేవినేని పురుషోత్తం, వి.సుంకరత్నమ్మ, యర్రగుంట్ల వెంకటేష్, సీతారాములు, నర్రా కేశన్న, చాబాల ఎర్రిస్వామి, యేళ్ల తిమ్మప్ప, ఇంద్రావతి ఓబులేష్, శంకర సుదర్శన్, ఈడిగ వేణుగౌడ్, ఖలంధర్, ఖాధర్‌బాషా, కౌకుంట్ల రవి, కొంకా సిద్దప్ప, ప్రభాకర్, వరప్రసాద్, లాలుస్వామి, గోపాల్, ఆనంద్, బాబు, షమ్ము, పెద్దన్న, భరత్, రమేష్, కరీం తదితరులు పాల్గొన్నారు.

# గుత్తిలో విజిలెన్స్ దాడులు


హోటళ్లను తనిఖీ చేస్తున్న దృశ్యం

**గుత్తి, మార్చి 29 ప్రభాత వార్త :** పట్టణంలోని పలు హోటళ్లపై బుధవారం విజిలెన్స్ మరియు రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు హోటళ్లలో బిర్యాని నాణ్యతను పరిశీలించారు. మాంసం నాణ్యతను తనిఖీ చేశారు. ఈ దాడుల్లో ఐదు గృహ వినియోగిత సిలిండర్లను అధికారులు సీజ్ చేశారు.

# రసాబాసగా దినసరి సుంకం వేలం


అధికారులతో వాగ్వివాదం చేస్తున్న దృశ్యం

**గుత్తి, మార్చి 29 ప్రభాతవార్త :** గుత్తి మున్సిపల్ పరిధిలో వివిధ సుంకం వసూళ్ల హక్కుకై బుధవారం నిర్వహించిన బహిరంగవేలం రసాబాసగా కొనసాగింది. ఇరువురు అభ్యర్థులను అనర్హత కారణంగా వేలంలో పాల్గొనేందుకు నిబంధనల మేరకు కమీషనర్ శరత్‌చంద్ర అనుమతించలేదు. దీంతో వారు అధికారులతో వాగ్వివాదానికి దిగారు. పోలీసుల సహకారంతో వారిని వెలుపలకు పంపి వేలం కొనసాగింది. దినసరి మార్కెట్ సుంకం వసూలుకై రఫిక్ 18 లక్షల 92 వేల రూపాయలతో దక్కించుకున్నారు. జంతువధశాలను 27 వేల రూపాయలకు కరీం దక్కించుకున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ దఫా 51 వేల రూపాయల మేర మున్సిపాలిటీకి అదాయం సమకూరింది.

# నారాలోకేష్‌కు గజమాలతో స్వాగతించిన టిడిపి మురళీ కృష్ణ


నారాలోకేష్‌కు గజమాల సత్కరిస్తున్న టిడిపి మురళీకృష్ణ

**రొద్దం, మార్చి 29 ప్రభాతవార్త :** పెనుకొండ వై జక్షన్ వద్ద నిర్వహించిన నారాలోకేష్ బాబు యువగళం పాదయాత్రలో శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బి.కె పార్ధసారధి సమక్షంలో రొద్దం మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మురళీ కృష్ణ నారాలోకేష్‌ను కలిసి గజమాల వేసి అభినందలు తెలియజేశారుటిడిపి పార్టీ బలోపేతానికి యువత కష్టపడి తెలుగుదేశం పార్టీ ని రాష్ట్రంలో 2024 లో అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని నారాలోకేష్ తెలియజేసి మురళీ కృష్ణను అభినందించారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ, అశ్వర్థనారాయణ, పవన్ రుద్రప్రసాద్, పవన్, రామచంద్ర, సురేష్ టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 3 వతేదీ నుంచి దొడగట్టమ్మ, కరియమ్మ దేవత జాతర మహోత్సవం



**అమరాపురం, మార్చి 29 ప్రభాతవార్త**

మండల పరిధిలోని హాలుకూరు గ్రామంలో వెలసిన శ్రీ దొడగట్టమ్మ, కిరియమ్మ దేవత జాత ఏప్రిల్ 3వ తేదీ నుంచి 5 వతేదీ వరకు జాతర నిర్వహిస్తున్నట్లు కమిటి అధ్యక్షులు గురుదేవప్ప, ఉపాధ్యక్షులు హాలుకూరు కాంతరాజ్, కార్యదర్శి పేలు బండరామన్నలు తెలిపారు. 3న జలధి ఉత్సవాలు, గంగాపూజా, దేవి మహత్య నాటకప్రదర్శన 4 హారిత ఉత్సవాలు, 5న బూదప్ప సేవలతోపాటు సామాజిక నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఇందులో హాలుకూరు గ్రామ పంచాయతీ గ్రామాలతోపాటు పేలు బండ, కొండాపురం, వీరాపురం పుల్లికుంట, బ్యాడ్రళ్ళి, బైపనహళ్ళి, కలిపి, వస హళ్ళి తదితర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు.

# జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

-ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి



**ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త :** అనంతపురం జిల్లా ప్రజలు, ముఖ్యంగా ఉరవకొండ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి బుధవారం శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుపుకునే శ్రీరామనవమి పండుగను తెలుగుప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో సంతోషంగా జరుపుకొవాలని ఆకాంక్షించారు. శ్రీరాముడు ప్రజలందరికీ ఆయురారోగ్య ఐశ్వర్యాలు, సుఖసంతోషాలు, ఆనందాన్ని అందించాలని ప్రార్థిస్తున్నానన్నారు. లోక కళ్యాణార్థం భగవంతుడు శ్రీరాముని రూపంలో మానవ జన్మ పొంది యావత్తు మానవాళికి ఆదర్శప్రాయుడయ్యారన్నారు.

# వైసిపిని గద్దెదింపడానికి ప్రతిపక్షాలు ఏకం కావాలి

-సిపిఐ రాష్ట్రకార్యదర్శివర్గసభ్యులు జగదీష్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు జగదీష్

**గుంతకల్లు టౌన్, మార్చి 29 ప్రభాతవార్త :** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని గద్దె దింవడానికి ప్రతిపక్షాలు ఏకం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జగదీష్ అన్నారు. రాష్ట్రంలో నిరంకుశ, అరాచకపాలన కొనసాగుతోందని విమర్శించారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఏదో మంచి చేస్తారని నమ్మి 151 సీట్లు కట్టబెడితే ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సైకోలా తయారయ్యాడన్నారు. అసెంబ్లీలో వామపక్ష ఎమ్మెల్యేలు లేనిలోటు స్పష్టంగా కనిపిస్తోందని మంత్రులు, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని పొగడడానికి సరిపోయిందన్నారు. అసెంబ్లీకి వున్న విలువ దిగజారిపోయిందన్నారు. అసెంబ్లీలో ప్రజల సమస్యలపై చర్చించిన పాపానపోలేదన్నారు. టిడిపి, సిపిఐ, సిపిఎం, జనసేనతో పాటు ఇతర పార్టీలు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. చట్టవిరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీపై పార్లమెంట్‌లో ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా అనర్హత వేటు వేశారన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ విషయంపై గళం పెంచాలని ఆయన కోరారు. నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రకు మంచి స్పందన రావడం హర్షించతగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గసభ్యులు గోవిందు, నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, పట్టణ కార్యదర్శి గోపినాథ్, మండల కార్యదర్శి రాముర్రాయల్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, మండల సహాయ కార్యదర్శి రామాంజినేయులుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం


తేదేపా కార్యకర్తలు సంబరాలు చేస్తున్న దృశ్యం

**గుత్తి, మార్చి 29 ప్రభాతవార్త :** పట్టణంలో బుధవారం టిడిపి ఆధ్వర్యంలో ఆ పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ సర్కిల్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఎన్‌టిఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. కార్యకర్తలు పెద్దఎత్తున బాణసంచా పేల్చారు. పేదల కోసం పాటుపడే పార్టీ కేవలం టిడిపి ఒక్కటేనని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్‌చార్జ్ హరినాథ్‌గౌడ్, పార్టీ పట్టణ, గ్రామీణ కన్వీనర్లు రవిశంకర్‌గౌడ్, బద్రివలి, తెలుగుయువత కన్వీనర్ కరిడికొండ సుధాకర్‌నాయుడు, మాజీ ఎంపిపి వీరేష్, టౌన్‌బ్యాంకు చైర్మన్ అబ్దుల్‌జిలాన్, వైస్‌చైర్మన్ కృష్ణ, ఎస్‌సి, ఎస్‌టి సెల్ రాష్ట్ర నాయకులు దిల్‌కా శీనా, కోనేటి గోవిందు, తెలుగుయువత జిల్లా కార్యదర్శి శ్రీకాంత్‌చౌదరి, ధర్మాపురం శ్రీనివాసులు, పెద్దఎత్తున మాజీ సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయండి

- సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

**శ్రీసత్యసాయిజిల్లా,మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి:**


సమీక్షా సమావేశంలో అధికారులకు సూచనలు ఇస్తున్న సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

జిల్లా పరిధిలో చేపడుతున్న వివిధ ప్రభుత్వ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులనూ దేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, 716జి, 342, 44 రహదారులు, ఎపిఐఐసి, వివిధ రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణప్రక్రియపై పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్‌తో కలసి ఆర్డిఓలు, తహశీల్దార్లతో ఇప్పటి వరకు జరిగిన పురోగతిపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, రాయదుర్గం-తుంకూరు రైల్వే ప్రాజెక్టులకు, ఇరిగేషన్‌కు సంబంధించి భూసేకరణప్రక్రియలో ఎలాంటి అలస్యంచేయరాదని ఆదేశించారు. భూ సేకరణ ప్రక్రియ ఆలస్యం చేయడం వల్ల ప్రాజెక్టులూలస్యం అవుతాయన్నారు. ఆయా మండలాల తహశీల్దార్‌లు ఈ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, శ్రద్ధపెట్టి పనిచేసి ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా వేగంగా భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. కదిరి , ముదిగుబ్బ, పెనుకొండ, బత్తలపల్లి తదితర ప్రాంతాల్లో అవార్డులు మంజూరైనప్పటికీ బ్యాంకు ఖాతాలకు సంబంధించిన వివరాలు సక్రమంగా లేవని, వెంటనే పూర్తి వివరాలు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. భూ సేకరణ అంశంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తెలిపితే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓలు భాగ్యరేఖ, తిప్పేనాయక్, రాఘవేంద్ర, కలెక్టరేట్ సూపరింటెండెంట్ ఆనంద్, తహశీల్దార్‌లు నేషనల్ హైవేస్ ఎపిఐఐసి అధికారులు పాల్గొన్నారు.

# పంచాయతీకి రూ. 3.88 వేలు ఆదాయం

**అమరాపురం, మార్చి 29 ప్రభాతవార్త**

అమరాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు వారపు సంత, దిన సంత, బస్టాండ్ మటన్ మార్కెట్లపై వేలం ను వీవోఆర్డీ సుధాకర్ సమక్షంలో గ్రామ కార్యదర్శి ఈరన్నల ఆధ్వర్యంలో బుధవారం వేలం పాట నిర్వహించారు. ఇందులో మంజునాథ్ అనేక వ్యక్తికి రూ 1.55, 100 లు దిన సంత మంజునాథ్ లింగప్పకు రూ. 75,500 లు బస్టాండ్ రూ. 1.40,000 లు, నాగరాజు, దొడ్డయ్య మటన్ మార్కెట్ రూ. 18 వేలు మహ్మద్‌కు తక్కినట్లు వీవోఆర్డీ సుధాకర్ తెలిపారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ర్యాలీలో పాల్గొన్న జె.సి, టిడిపి నాయకులు, కార్యకర్తలు

**తాడిపత్రిఅర్బన్, మార్చి 29 ప్రభాతవార్త**

పట్టణంలో మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. జె.సి ప్రభాకర్‌రెడ్డి పిలుపు మేరకు భారీ ఎత్తున టిడిపి శ్రేణులు, జె.సి అభిమానుల అశేష జనవాహిని నడుమ ర్యాలీని నిర్వహించారు. ముందుగా జె.సి ప్రభాకర్‌రెడ్డి స్వగృహం నుండి ప్రార ంభమైన ర్యాలీ ఎన్‌టిఆర్ సర్కిల్ వరకు సాగింది. తెలుగుదేశంపార్టీ ర్యాలీతో పట్టణంలోని సిబి రోడ్డు తెలుగుదేశంపార్టీ జెండాలతో పసుపుమయమైంది. జై తెలుగుదేశం, జై జె.సి నినాదాలతో అభిమానులు హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు, జె.సి అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే టిడిపి ధ్యేయం



కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

**పుట్లూరు, మార్చి 29 ప్రభాతవార్త**

ప్రజల సంక్షేమం కోస ం అనునిత్యం కష్టపడే పార్టీ తెలుగుదేశం పార్టీ ఒక్కటేనని టిడిపి నాయకులు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఎన్‌టిఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుదర్శన్‌నాయుడు, బాలరంగయ్య, ఓబుళనాయుడు, బ్రహ్మయ్య, గోవర్ధన్‌రాజు, సోము, రాజేష్, రవినాయుడు, రామాంజిచౌదరి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 4న వైఎస్ఆర్ ఆసరా

**పుట్లూరు, మార్చి 29 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న ఎంపిడిఒ యోగానందరెడ్డి

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో ఏప్రిల్ 4వతేదీన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ యోగానందరెడ్డి తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వెలుగు సిసిలు, యానిమేటర్లు, ఉపాధి హామి సిబ్బందితో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమానికి అన్ని గ్రామ పంచాయతీల నుండి వైఎస్ఆర్ ఆసరా లబ్ధిదారులను తీసుకరావాలని ఆయన తెలియచేశారు. సమావేశానికి హాజరయ్యే వారి కోసం తాగునీరు, భోజన సౌకర్యాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎపిఎం, ఉపాధిహామి పథకం ఎపిఒ పాల్గొన్నారు.

## కెజిబివిలో ప్రవేశాలకై దరఖాస్తు చేసుకోండి



ఎస్ఒ మాధవి

**యల్లనూరు, మార్చి 29 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో 6, 11తరగతుల ప్రవేశాల కొరకు 7,8,9 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎస్ఒ మాధవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఒ మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఆన్‌లైన్‌లో ఈ నెల 27 నుండి ఏప్రిల్ 20వతేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. 11వతరగతి సిఇసి గ్రూపులో 40సీట్లు, 6వ తరగతిలో 40 సీట్లు, 8వ తరగతిలో 6 సీట్లు, 9వతరగతిలో 2 సీట్లు అందుబాటులో వున్నాయన్నారు. మరిన్ని వివరాల కోసం పాఠశాలలో సంప్రదించాలని ఎస్ఒ తెలిపారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**యల్లనూరు, మార్చి 29 ప్రభాతవార్త**



కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

మండల కేంద్రంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో బుధవారం టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు దొడ్లో రామాంజినేయులు, సదాశివారెడ్డి, రామకృష్ణారెడ్డి దొడ్లో హనుమయ, మురళి, రామాంజి, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు

**తాడిపత్రిరూరల్, మార్చి 29 ప్రభాతవార్త**



మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత ్సవాలు గురువారం నుండి ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాలు శ్రీరామనవమి పండుగ రోజు ప్రారంభమై ఏప్రిల్ 8వతేదీ వరకు జరగనున్నట్లు ఆలయ కమిటీచైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ ఇఒ సుబ్రమణ్యంలు తెలిపారు. ఇందులో భాగంగా గురువారం ఆలూరుకోనలో విశ్వక్షేనారాధన, వాసుదేవపుణ్యాహవాచనము, అంకురార్పణ, ధ్వజారోహణము, కలశస్థాపన, దీక్షాహోమం, స్వామివారికి అభిషేకాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 31న ఆలూరులో స్వామివారు సింహవాహనంపై భక్తులకు దర్శనమివ్వనున్నారు, ఏప్రిల్ 1న చిన్నశేషవాహనము, 2న పెద్దశేషవాహనము, 3న హనుమద్‌వాహనము, 4న గరుడవాహనము, 5న గజవాహనము, 6న ఆలూరులో శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామి కల్యాణోత్సవం, రథోత్సవం, భక్తులకు అన్నదానం, 7న అశ్వవాహనము, పారవేటోత్సవము, 8న కోనలో తీర్థవాది, వసంతోత్సవము, చక్రస్నానము, పుష్పయాగ మహోత్సవము, హంసవాహనముపై గ్రామోత్సవంతో స్వామి వారి బ్రహో ్మత్సవాలు ముగియనున్నాయి. ఇదే రోజు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లను ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీంలు పర్యవేక్షించనున్నారు.

## నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**యాడికి, మార్చి 29 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

మండలంలోని వెంగన్నపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు భాస్కర్‌రెడ్డి తండ్రి విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డి బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, యువ నాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డిలు గ్రామానికి చేరుకుని వెంకటరెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, భోగాతి బ్రహ్మానందరెడ్డి, బాలరమేష్‌బాబు పాల్గొన్నారు.

## పంటనష్టంపై ఉన్నతాధికారులు పరిశీలన

**యాడికి, మార్చి 29 ప్రభాతవార్త**



అరటిపంటను పరిశీలిస్తున్న అధికారులు

మ ం డ ల ం లో ని రాయలచెరువు గ్రామంలో చోటు చేసుకున్న అరటిపంట నష్టాన్ని ఉద్యానవన ఉన్నతాధికారులు బుధవారం పరిశీలించారు. స్థానిక యాడికి గేటు వద్ద సివి రమణారెడ్డి , రామ కృష్ణారెడ్డిలు కలిసి సాగుచేస్తున్న అరటిపంట సరైన దిగుబడి రాకపోవడంతో అరటిమొక్కలు సరఫరా చేసిన కంపెనీపై ఫిర్యాదు చేయడానికి వారు ఉద్యుక్తులయ్యారు. ఉద్యానవన అధికారుల నివేదిక అవసరం కావడంతో సదరు రైతులు ఉద్యానవన అధికారులను సంప్రదించారు. ఇందులో భాగంగా బుధవారం శాస్త్రవేత్త సుశీల, ఉద్యానవన ఎడి నరసింహారావు, ఉద్యానవన అధికారి ఉమాదేవి, వ్యవసాయశాఖ ఎడి నారాయణనాయక్, మండల వ్యవసాయ అధికారి మహబూబ్‌బాషలు క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలించారు. త్వరలోనే నివేదిక తయారు చేసి బాధిత రైతులకు అందచేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవనశాఖ సిబ్బంది కోమల, సోమనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తేదేపా ఆవిర్భావ దినోత్సవం

**యాడికి, మార్చి 29 ప్రభాతవార్త**



ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద తేదేపా నాయకులు

మండల కేంద్రంలో తెలుగుదేశంపార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద యాడికి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్‌టిఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ రామారావు 1982 మార్చి 29న టిడిపి పార్టీని స్థాపించి 9 నెలల్లోనే అధికారం దకి ్కంచుకోవడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు, మాజీ ఎంపిపి వేలూరు రంగయ్య, నాగమునిరెడ్డి, రవికుమార్‌రెడ్డి, చరణ్, చలమారెడ్డి, శేఖర్, రాజశేఖర్, మధురాజు, తాంద్ర విక్రమ్, బొట్టు శేఖర్, నరసింహులు, మెకానిక్ బాబు, పుప్పాల దేవేంద్ర, లక్ష్మణ్, గోపాల్‌నాయుడు, రజక శేఖర్, నీలకంఠారెడ్డి, ఆదినారాయణ, రామాంజినేయులు, హరినాథ్‌రెడ్డి, చంద్ర, రామానాయుడు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తేదేపా ఆవిర్భావ దినోత్సవం

**పెద్దపప్పూరు, మార్చి 29 ప్రభాతవార్త**



ఎన్‌టిఆర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో తెలుగుదేశంపార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ నాయకులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా పార్టీ వ ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అరి ్పంచారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ మైనార్టీ ఉపాధ్యక్షులు షెక్షావలి, తేదేపా సీనియర్ నాయకులు కొడమల కృష్ణయ్య, తలారి కృష్ణ, అబ్దుల్లా, యువనాయకులు వీరాంజి నేయులు, వడ్డే వీరామాంజినేయులు, శేఖర్, అజర్, ప్రవీణ్, శీన, జిలాన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వమే పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలి

**పెద్దవడుగూరు, మార్చి 29 ప్రభాతవార్త**



వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

అర్హులైన లబ్ధిదారులందరికి ప్రభుత్వమే పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని బుధవారం సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ ఆధ్వర ్యంలో సిపిఐ నాయకులతో కలిసి మండలంలోని క్రిష్టిపాడు సచివాలయం ఎదుట ధర్నా నిర్వహించి సచివాలయం కార్యదర్శి సోముకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వెంకటరాముడుయాదవ్ మాట్లాడుతూ పేదల ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టిడ్కో గృహాలు 90 శాతం పూర్తయినప్పటికి లబ్దిదారులకు స్వాధీనం చేయలేదన్నారు. పేదలకు సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోలరంగస్వామి, క్రిష్టిపాడు శాఖ కార్యదర్శి అల్లాబకాష్, కొండుపల్లి కార్యదర్శి ఆదినారాయణ, అప్పేచెర్ల కార్యదర్శి చిన్ననారాయణస్వామి, సిపిఐ నాయకులు వెంకటరాముడు, శివయ్య, మధుసూదన్‌రెడ్డి, ఇమాంశ, చౌడయ్య, బాలనారాయణ, రామాంజినేయులు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితుల్లో ముగ్గురు రక్తదానం



రక్తదానం చేస్తున్న దృశ్యం

**యాడికి, మార్చి 29 ప్రభాతవార్త**

తాడిపత్రిలో ఆశ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొలిమి గుండ్లకు చెందిన లక్షీ ్మప్రసన్నకు నాలుగు యూనిట్ల బి పాజిటీవ్ రక్తం అవసరమైన వైద్యులు తెలపడంతో బుధ వారం యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారిని సంప్రదించడం జరిగింది. ఫౌండేషన్ సభ్యులు యాడికి రాఘవేంద్ర కాలనీలో నివసిస్తున్న దాసరి విశ్వనాథ్, ఆంజనేయస్వామికాలనీలో నివసిస్తున్న గణేష్‌కుమార్, తాడిపత్రి మండలం సజ్జలదిన్నె గ్రామానికి చెందిన తలారి జగన్‌మోహన్‌లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు బండారు బాలకృష్ణ, సెక్రటరీ ఆలూరు చంద్రశేఖర్‌రెడ్డి, సభ్యులు చింతా నరసింహ, తాడిపత్రి ఫౌండేషన్ సభ్యులు పల్లా శ్రీరంగ, లక్ష్మినారాయణ, జగన్ పాల్గొన్నారు.

## సమస్యలపై గళమెత్తిన కౌన్సిలర్లు



మాట్లాడుతున్న చైర్‌పర్సన్, సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్లు

**కదిరి, మార్చి 29 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న వివిధ రకాల సమస్యలపై కౌన్సిలర్లు గళం విప్పారు. బుధవారం పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశంలో చైర్‌పర్సన్ నజుమున్నీసా సాధిక్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు వార్డు పరిధిలో నెలకొన్న సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. 5వ వార్డు కౌన్సిలర్ కిన్నె కళ్యాణ్ మాట్లాడుతూ.. పట్టణంలోని టైటానిక్ హాల్, ఎన్జీఒ కాలనీ, మదనపల్లి రోడ్డు, షారూన్ స్కూల్ తదితర సమీప ప్రాంతాల్లో మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ లే ఔట్లు వేస్తున్నారని అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పందించిన మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు, అక్రమ లే ఔట్లు గుర్తించి రిజిస్ట్రేషన్ చేయవద్దని ఆ శాఖ అధికారులకు లేఖ రాశామన్నారు. 26వ వార్డు కౌన్సిలర్ ఫయాజ్ మాట్లాడుతూ.. మక్కా, అలామ్‌ఖాన్ మజీదు వద్ద వక్ఫ్‌బోర్డు భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. కమిషనర్ స్పందిస్తూ పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. టిడిపి కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా మాట్లాడుతూ ఈ నెల 25వ తేదిన దినసరి కూరగాయల మార్కెట్ వేలం పాట నిర్వహించారని, కమిషనర్ ఇద్దరు వ్యక్తులకు మాత్రమే ఫాల్‌దిన్ సర్టిఫికెట్ మంజూరు చేశారని, 10:50 గంటలకు ఇద్దరు వ్యక్తులు వస్తే సర్టిఫికెట్లు ఇవ్వలేదని ఆరోపించారు. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ వారం రోజులు ముందే నోటిఫికేషన్ జారీ చేశామని, అధికారులపై అనవసరమైన నిందలు వేయడం సబబు కాదన్నారు. కౌన్సిలర్ షబ్బీర్ మాట్లాడుతూ.. రంజాన్ మాసం ప్రారంభమైందని, పట్టణంలో అపరిశుభ్రతను తొలగించాలని కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. సమస్యను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కౌన్సిలర్ కళ్యాణ్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో 100 మంది ఔట్‌సోర్సింగ్‌లో సగం మందికిపైగా సొంత కార్యక్రమాలు నిర్వహిస్తూ విధులకు దుమ్మా కొడుతున్నారని, అలాంటి వారిపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్పందించిన కమిషనర్ పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు రాజశేఖర్‌రెడ్డి, గంగాదేవి, కౌన్సిలర్లు షబ్బీర్, ఇస్మాయిల్, హారిని, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న అత్తారు చాంద్‌బాషా

**కదిరి, మార్చి 29 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్ బాషా, తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషా మాట్లాడుతూ.. సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ల అన్న నినాదంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు. ప్రతి పేదవానికి కూడు, గూడు, గుడ్డ, అందించాలన్న సంకల్పంతో ఎన్టీఆర్ చేసిన కృషి ఎనలేనిదన్నారు. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో ఆనందం చూడాలన్న సంకల్పంతో తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. ఏ ఆశయంతో ఎన్టీఆర్ పార్టీని స్థాపించారో.. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శంకర, నాయకులు భయప్ప, మస్తాన్, లాయర్ కృష్ణమూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం



టీడీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్న దృశ్యం

**నల్లమాడ మార్చి 29 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి దేశంలో ఒక ప్రత్యేక సా ్థనాన్ని గుర్తింపు తెచ్చారని అదే పద్ధతిలోనే నారాచంద్రబాబునాయుడు కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులను సన్మానించారు. అనంతరం 30పడకల ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలకన్వీనర్ మైలేశివశంకర, దొన్నాకోట కేశవరెడ్డి, అబ్బాస్‌ఖాన్, బుట్టినాగభూషణంనాయుడు, పుట్లరవి, కేశవరెడ్డి, మంజునాథరెడ్డి, కిరణ్, గంగాపురం ప్రభాకర, బాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, కిష్టప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు



ఎన్టీఆర్ చిత్ర పటం వద్ద జెండాను ఎగురవేస్తున్న దృశ్యం

**తలుపుల,మార్చి29,ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని స్థానిక బస్టాండు మూడురోడ్ల కూడలి వద్ద మండల కన్వీనర్ ముబారక్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకొన్నారు. ముందుగా దివంగతనేత తెలుగుదేశం పార్టీని స్థాపించిన నందమూరి తారకరామారావుకు పూలమాలలు వేసి కేక్‌ను కట్ చేసి,పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ రాజారెడ్డి,ప్రధాన కార్యదర్శి జయచంద్ర,శీనా,సీనియర్ నాయకులు ఓబుళరెడ్డి,రఘునాథరెడ్డి, గంగరాజు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈద్గా ప్లాట్‌ఫాం నిర్మాణానికి పది లక్షలు విరాళం

**తలుపుల, మార్చి29, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని శర్ఫోద్దీన్ బాబా దర్గా దగ్గర ఉన్న ఈద్గా ప్లాట్‌ఫాం నిర్మాణానికి రాయలసీమ సేవాదల్ జోనల్ ఇంచార్జ్ డికె.బాబు పది లక్షల రుపాయలు విరాళం అందచేశారు.గతంలో ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పకుండా ఈద్గా ప్లాట్‌ఫాం నిర్మాణానికి రంజాన్ నెల పూర్తయ్యే లోపల పూర్తి చేస్తానని పది లక్షలు విరాళాన్ని కమిటి సభ్యులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఎంపి రఫి నాయక్, మాజీ సర్పంచ్ ఫయాజ్ అహమ్మద్, ఎస్,ఐ మ క్బు ల్ బా ష , శ్రీ ని వా స ు లు , కుమార్‌లు పాల్గొన్నారు.



ఈద్గా పనులను పరిశీలిస్తున్న దృశ్యం

## పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత జగన్‌కే సాధ్యం

**తనకల్లు, మార్చి 29, ప్రభాతవార్త**



సియం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే, మహిళలు

మండల పరిధిలోకి కొక్కంటి క్రాస్ వద్దగల పొలం సిద్దారెడ్డి ఫంక్షన్ హాల్‌లో స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించిన వైఎస్సార్ ఆసరా సంబరాలలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పాదయాత్రలో అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత ఎవరిది అంటే మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదే అని గర్వంగా చెప్పుకోవచ ్చని ఎమ్మెల్యే సిద్దారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆనాడు ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళలకు మరెన్నడూ చేపట్టినటువంటి కార్యక్రమాలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలుపరిచారన్నారు. తనకల్లు మండలానికి సంబంధించిన మొత్తం 670 మహిళా స్వయం సహాయ సంఘాలకు రూ. 4.27 కోట్ల రూపాయలను విడుదల చేయడమే కాకుండా నేరుగా అక్క చెల్లెమ్మల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా జగనన్న అక్కా చెల్లెమ్మలు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశ్యంతో క్రమం తప్పకుండా చెప్పిన సమయానికి చెప్పినట్లుగా అమలు పరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సిఈసి సభ్యులు, ఎంపిపి, జెడ్పిటిసి, వైస్ ఎంపిపిలు, కోఆప్షన్ సభ్యులు, జెసిఎస్ కన్వీనర్ , సర్పంచ్‌లు, వివిధ శాఖల చైర్మెన్‌లు, డైరెక్టర్‌లు, సచివాలయ కనీ ్వనర్లు, గృహ సారథులు, వాలంటీర్‌లు, సోషల్ మీడియా సోదరులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, స్వయం సాహాయక సంఘాల సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సొంత ఖర్చుతో నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేసిన పూల



నీటి శుద్ధి కేంద్రం ప్రారంభంలో పాల్గొన్న పూల శ్రీనివాస్‌రెడ్డి

**గాండ్లపెంట, మార్చి 29, ప్రభాతవార్త**

ప్రజల దాహార్తిని తీర్చడం కోసం తన సొంత నిధులతో వైకాపా రాష్ట్ర సీఈసి సభ్యులు పూల శ్రీనివాస్‌రెడ్డి నీటి శుద్ధి కేంద్రాన్ని శ్రీకారం చుట్టారు. ఈ మేరకు మండలంలోని వేపరాల గ్రామంలో తన సొంత ఖర్చుతో పూల శ్రీనివాసరెడ్డి నీటి శుద్ధి కేంద్రాన్ని తన చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం నీటి కుళాయి ప్రారంభించి రక్షిత నీటిని బిందెలకు వదిలారు. అంతకుముందు ఇక్కడ వైకాపా నాయకులు పూల శ్రీనివాస్‌రెడ్డికి పూలమాలలు వేసి స్వాగతం పలికారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన సర్పంచ్ భర్త అయిన వెంకటరమణ నాయక్‌ను పూలశ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వెంకటరెడ్డి, అమీర్, శివారెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

**గాండ్లపెంట, మార్చి 29, ప్రభాతవార్త:**



ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న టిడిపి నాయకులు

తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధశారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలి నందు టిడిపి మండల కన్వీనర్ కొండయ్య ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల కన్వీనర్ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు బడుగు, బలహీన వర్గాల కోసం తెలుగుదేశం పార్టీని నెలకొల్పడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గంగరాజు, టిడిపి నాయకులు ప్రసాద్, వీరమనాయుడు, అక్రమ్‌బాషా, రమేష్, అంజి నాయక్, నరసింహులు, దాదాపీర్, మహమ్మద్, తాజుద్దీన్, రమణరెడ్డి, బావా పాల్గొన్నారు.

## పేదవాడి కోసం పసుపు జెండా రెపరెపలాడిన రోజు

-ఆవిర్భావ దినోత్సవంలో టిడిపి నాయకులు

**ఓబుళదేవరచెరువు, మార్చి 29, ప్రభాతవార్త**



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

మండల కేంద్రం లోని టిడిపి కార్యాలయం, కొండకమర్ల కార్యాలయాల్లో బుధవారం టిడిపి 42వ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కొండకమర్లలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎన్టీఆర్ అమర్‌రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, టిఎన్‌టియుసి నిజాం, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి అంజినప్ప, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, పార్లమెంట్ రైతు మీడియా కో ఆర్డినేటర్ జాకీర్, నియోజకవర్గ బిసి సెల్ కార్యదర్శి అంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో అహంకార అధిపత్యంతో బడుగు, బలహీన వర్గాల ప్రజలు అనిచివేతకు గురౌతుంటే సమాజమే దేవాళయం ప్రజలే దేవుళ్లు అన్న నినాదంతో స్వర్గీయ నందమూరి తారకరామారావు మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత ఓబుళరెడ్డి, బోర్‌వెల్ రమణ, అంజనేయులు, అంజన్‌రెడ్డి, బోనాల రామాంజినేయులు, సాంబశివారెడ్డి, మస్తానమ్మ, గంటాశ్రీనివాసులు, వెంకటేష్, మండెం చాంద్‌బాష, షబ్బీర్, శంకరయ ్య, ఆనంద్‌రెడ్డి, గంగాద్రి, మాజీ సర ్పంచ్ షఫీ, మాజీ ఎంపిటిసి కీరేనాయక్, ఇర్షాద్, సాదిక్‌వలి, పందిపోటు శంకర పాల్గొన్నారు.

## నేడు బాలనాగమ్మ పౌరాణిక నాటకం

**తనకల్లు, మార్చి 29, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని దేవళంతండాకు రామప్పకుంట తండాకు చెందిన ప్రొఫెసర్ రెడ్డప్ప ఆధ్వర్యంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా నేడు బాలనాగమ్మ పౌరాణిక నాటకం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నాటకానికి చుట్టుప్రక్కల గ్రామాల నుండి ప్రజలు తరలిరావాలని వారు కోరారు.

## వివాహిత ఆత్మహత్య

**కదిరి, మార్చి 29 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోని వాని వీధిలో నివాసం ఉంటున్న వనజ(24) బుధవారం ఆత్మహత్యకు పాల్పడింది. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు నల్లమాడ మండలం దొన్నికోటకు చెందిన వనజను తనకల్లు మండలం రాసినేపల్లికి చెందిన అంజినప్పతో గత మూడు నెలల క్రితం వివాహం అయిందని, కుటుంబ కలహాలతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోస్టు మార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

